# మోహెరుని అందం

మోహెరుని అందం – ఏమనందం
మోహెరుని అందమే - అందం అందం

మోహెరుని అందం - మోహెరుని చందం
అందం చందం – ఏమనందం

ముఖమరవిందం - నయనారవిందం
అందము కనరాదటే – గోవిందుడనవీడెనే

కరమరవిందం - పదమరవిందం
కన్నుల వీక్షించవే - ఆపన్నుల రక్షించునే

ముందుమీసం ఆ జగదీశం - వెనుకవేణి ఆ జగజనని
గౌరీశుడని ఎంచవే – అర్ధనారీశ్వరుని గాంచవే

హావంఅందం భావంఅందం – నయనానందం బహ్మానందం
భక్తిగ గనరాదటే - ముకిని గొనరాదటే